కొంగ సింగిలో వివాహిత ఆత్మహత్య

- భర్త బెట్టింగులే కారణం
- మృతురాలి తల్లి ఆరోపణ

విశాలాంధ్ర-గొలుగొండ: గొలుగొండ మండలం కొంగ సింగి గ్రామంలో వివాహిత గురువారం తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విరామ నేవీ ఉద్యోగైన భర్త అరిటా ప్రసాద్ బెట్టింగులు ఆడి అప్పులు పాలవుతున్న భర్తను మందలించినా పట్టించుకోక పోవడంతో మనస్థాపా నికి గురై అరిటా లక్ష్మీపార్వతి(26) గురువారం ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. దీంతో కుటుంబ సభ్యులు గొలుగొండ ఎస్సై పి రామారావుకు ఫోన్లో సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటనా స్థలాన్ని చేరుకుని ఎస్సై మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి తరలించారు. బెట్టింగులు ఆపమని పలుమార్లు చెప్పినా వినకపోవడంతో మనస్థాపన గురై తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని తల్లి పప్పల కుమారి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతిరాలికి మూడున్నర ఏళ్ల బాబు ఉన్నాడు.

మెరుగైన సమాజానికి యువతలో మార్పు రావాలి

ఆంధ్ర విశ్వ విద్యాలయం కళాశాల అభివృద్ధి మండలి డీన్ ప్రొఫెసర్ టి.వి.కృష్ణ

విశాలాంధ్ర-పాయకరావుపేట: శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ అయిన స్పేసెస్ డిగ్రీ కళాశాల అటానమస్ ను ఆంధ్ర యూనివర్సిటీ కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ప్రొఫెసర్ టి.వి. కృష్ణ సందర్శించారు. అటానమస్ కళాశాల నూతన పరీక్షా విభాగాన్ని, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ విభాగాలను ఆయన ప్రారంభించారు. కళాశాలలో అన్ని విభాగాలను, సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ శ్రీప్రకాష్ కళాశాల యూనివర్సిటీ స్థాయిలో ఉందని, ఇక్కడ ఉన్న సదుపాయాలను, వనరులను విద్యార్థులు ఉపయోగించుకొని బాగా చదువుకుని, జ్ఞానాన్ని సంపాదించి దేశానికి ఉపయోగపడాలని తెలిపారు. విద్యార్థులు తమ కాలాన్ని సద్వినియోగపరుచుకున్నపుడే ఉన్నత స్థితికి చేరుకుంటారని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమములో విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్, ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.రామకృష్ణా రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బస్ డ్రైవర్ నిజాయతీ...

పలువురు అభినందనలు

విశాలాంధ్ర-రావికమతం: మండలంలో మెడివాడ గ్రామానికి చెందిన ముచ్చకర్ల శ్రీను బస్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. బస్‌లో తనకు దొరికిన బంగారు వస్తువు బాధితులకు అందించి నిజాయితీకు మారుపేరుగా నిలవడం తో గ్రామస్తులు అభినందించారు. మెడివాడ గ్రామానికి చెందిన ముచ్చకర్ల శ్రీను కుటుంబం పోషణ నిమిత్తం నర్సీపట్నం డిపోలో అవుట్ సోర్సింగ్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులలో భాగంగా నర్సీపట్నం నుంచి విశాఖ నాన్ స్టాప్ బస్ డ్రైవర్ గా విధులకు వెళ్లాడు తిరుగు ప్రయాణంలో గాజువాకకు చెందిన మహిళ దిగిపోగా బంగారు వస్తువు చేతమానం పోగొట్టుకున్నది. విషయం తెలుసుకున్న బాధితులు డిపోకు....ఫోన్ చేసి శ్రీను నెంబర్ తెలుసుకొని ఫోన్ చేశారు. వస్తువు దొరకడంతో 50వేలు విలువగల వస్తువు బాధితులకు అందించారు. విషయం తెలుసుకున్న మెడివాడ గ్రామస్తులు శ్రీను నిజాయితీని అభినందించారు.

సీఐ ప్రేమ్ కుమార్ ను కలిసిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర-అనకాపల్లి: టౌన్ సీఐ ప్రేమ్ కుమార్ ను గురువారం వైసిపి 80 వ వార్డ్ ఇంచార్జ్ కె.ఎం. నాయుడు, గవర కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడశివ మర్యాద పూర్వకంగా కలసి సత్కరించారు. పట్టణంలో ప్రశాంత వాతావరణం ఉంటుందని అలాగే వైసిపి శ్రేణులు కూడా అనకాపల్లి నియోజకవర్గ సమన్వయ కర్త మలశాల భరత్ పిలుపు మేరకు చేసే ప్రతి కార్యక్రమం కూడా శాంతి భద్రతలకు విఘాతం కలగ కుండా చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ విల్లూరి శివ సూరి.. మొగలపల్లి సుబ్బారావు.సూరిశెట్టి సత్తి బాబు రాపేటి మహా లక్ష్మీ నాయుడు, శ్రీధరాల మనోజ్. ఎల్లపు గాంధీ,ఏడువకల నారాయణ రావుతదితరులు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ధర్మశ్రీ, బొడ్డేడ

విశాలాంధ్ర-అచ్యుతాపురం: మండలంలో నునపర్తి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ చే పార్టీ నాయకులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దేశంశెట్టి శంకరరావు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు శనివాడ జువ్వాలనాయుడు, నునపర్తి వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగాలమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో మూలపేట గ్రామంలో కొలువైయున్న గంగాలమ్మ తల్లి అమ్మవారికి మార్గశిర మాసం మొదటి గురువారం సందర్భంగా లక్ష పసుపు కొమ్ములతో అలంకరణ చేశారు.గ్రామ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే గంగాలమ్మ తల్లిని గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు దంపతులు దర్శించుకొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మార్గశిర మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం పెద్ద వెలమ వీధి లో వేంచేసియున్న స్వయం భూ శ్రీ లక్ష్మమ్మ పేరంటాలు దేవాలయంలో మార్గశిర మాసం సందర్భంగా లక్ష్మీవారం మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్గశిరం మొదటి లక్ష్మీవారం సందర్భంగా వేకువ జాము నుండి మహాలక్ష్మి అమ్మ వారికి శ్రీ సూక్త విధానంలో పాలు, పంచామృతములు, పసుపు, కుంకుమ సుగంధ పరిమళ ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకములు, అమ్మవారికి పట్టు చీరలు, మొక్కుబదులు సమర్పణ మొదలైన కార్యక్రమాలు భక్తులు, మహిళలచే నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నున్న గోపాలరావు తెలియజేశారు. అలాగే మార్గశిరం నాలుగవ లక్ష్మీవారం భక్తులకు మహా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. చోడవరం చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాలు నుండి భక్తులు ఇక్కడకు విచ్చేసి ప్రతి గురువారం అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీ. కోరిన కోరికలు సిద్ధించే కల్పవల్లిగా చోడవరం శ్రీ లక్ష్మమ్మ పేరంటాలు చరిత్ర ప్రసిద్ధి చెందినది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వహణ కమిటీ తెలియజేసారు.

స్కూల్లో కళావేదిక నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-రావికమతం : మండలం లో కొత్తకోట కు చెందిన ప్రముఖ కిరాణా వ్యాపార వేత్త కేదారి శెట్టి కాశీవిశ్వ నాథ్ ఆర్థిక సాయం తో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కళా వేదిక నిర్మాణానికి గురువారం భూమి పూజ చేసారు. కళా వేదిక నిర్మాణానికి సుమారు రూ. 4 లక్షలు తమ సొంత నిధులు కేటాయించారు. ఆయన తండ్రి స్వర్గీయ కేదారి శెట్టి కృష్ణా రావు జ్ఞాపకార్థం ఈ కళా వేదిక ను నిర్మిస్తున్నట్టు ఆయన చెప్పారు. కళా వేదిక నిర్మాణం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో చోడవరం టిడిపి మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి, గోవిందరా వు, పాఠశాల కమిటీ చైర్మన్ దుప్పట్ల శ్రీను, టిడిపి నాయకులు కోట సత్తిబాబు, మాజీ వార్డు సభ్యులు సిద్దబత్తుల రాము, పాఠశాల ఉపాధ్యా యులు తదితరులు పాల్గొని కాశీ విశ్వనాధ్ ను ఘనంగా సన్మానించారు. ..

దళారి వ్యవస్థను రద్దు చేయడానికే

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

కొత్తపెంటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర-దేవరాపల్లి: దళారి వ్యవస్థను రద్దు చేయడమే లక్ష్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. మండలం లోని కొత్తపెంటలో రైతులకు సౌలభ్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, కలెక్టర్ విజయకృష్ణన్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. రైతు అమ్మిన ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర పెంచిందన్నారు. క్వింటాకు 2389 రూపాయలు ధాన్యం అమ్మిన రెండు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాలో జమవుతాయన్నారు. రైతుకు పెట్టుబడి సాయం కింద మూడు విడతల్లో 20 వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రస్తుతం ఆరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించమన్నారు. అవసరమైతే కేంద్రాలు పెంచుతామని కలెక్టర్ విజయకృష్ణన్ స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లు వరకు తీసుకువెళ్లే బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గంలో 20 కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ముందస్తుగా ప్రారంభమయ్యాయని తెలిపారు. ధాన్యం కొనుగోలులో జాప్యం జరిగిన, సమీక్ష వచ్చిన వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.గతంలో కలిగొట్ల- వేచలం వంతెన నిర్మాణానికి నాలుగు కోట్ల 50 లక్షలు రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. దీనిపై కలెక్టర్ దృష్టి సారించాలని, కొత్తపెంట గ్రామాన్ని కె కోటపాడు మండలంలో చేర్చడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో రైతులకు సబ్సిడీపై ప్రభుత్వం అందించిన విత్తనాలను అందజేశారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యం నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని మార్చరైజ్ చేసే విధానం, గ్రేడింగ్ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్ పీవీజీ కుమార్, రైవాడ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పోతల పాత్రు నాయుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షు, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముదు నాయుడు, డీఎస్‌ఓ కె వి ఎల్ ఎన్ మూర్తి, డి ఎం జె. జయంతి, ఆర్డీవో ఎస్ కె ఆయిషా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ప్రత్యేక అధికారులు మంజులవాణి, సి హెచ్ రవీంద్రబాబు, తహసీల్దార్ పి.లక్ష్మీదేవి, ఎంపీడీవో ఎం.వి సువర్ణరాజు, చిరికి గొవింధరావు, సర్పంచ్ రొంగలి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత కర్రి సాయికృష్ణ సహకారంతో పేటకట్టు సంఘం చేలకు విద్యుత్ వెలుగులు

రైతుల సంక్షేమానికిచ్చిన మాట నిలబెట్టుకున్న సాయికృష్ణ

విశాలాంధ్ర-మునగపాక: మేజర్ పంచాయతీ మునగపాక గ్రామ రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మరో మంచి పనికి ముందుకొచ్చారు. గత నెలలో జరిగిన మునగపాక రైతు సంఘం సమావేశంలో మహిళలు మరియు రైతులు చీకట్లో చేల దారులలో నడవడంలో ఇబ్బంది పడకూడదు అని ప్రకటిస్తూ 12 మూల సంఘాల పరిధిలోని చేలకు సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు పేటకట్టు మూల సంఘం పరిధిలోని చేలకు స్వయంగా పర్యవేక్షిస్తూ వీధి దీపాల ఏర్పాటు పనిచేశారు.సాయంత్రానికి అన్ని స్తంభాలకు లైట్లు అమర్చడంతో రైతుల సమక్షంలో స్విచ్ ఆన్ చేసి విద్యుత్ వెలుగులను అందుబాటులోకి తీసుకువచ్చారు. చీకట్లో చేలకు వెళ్లాల్సి వచ్చి ఇబ్బంది పడుతున్న మహిళలు, రైతులు సాయికృష్ణకు ధన్యవాదాలు తెలియజేసారు. రైతులకు,మహిళలకు ఉపయోగపడే విధంగా సాయికృష్ణ చేసిన ఈ మంచి పనికి మాజీ జడ్పీటీసీ మళ్ల సంజీవరావు,పేటకట్టు మూల సంఘం అధ్యక్షులు మళ్ల చిన జగ్గారావు,రైతులు సాయికృష్ణను సాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమ్మెల్యే గంటా జన్మదిన సందర్భంగా గంటా యువసేన

9. 10 విద్యార్థులకు మేప్ పాయింటింగ్ బుక్స్. ప్లాంక్స్, జామెట్రీ బాక్సులు పంపిణీ

విశాలాంధ్ర-కశింకోట: మాజీ మంత్రి భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలలో భాగంగా గంటా యువసేన ఆధ్వర్యంలో మూడవ రోజు బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర ,రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు పాల్గొని 9. 10 వ,తరగతి విద్యార్థినీ విద్యార్థులకు మేప్ పాయింటింగ్ బుక్స్. ప్లాంక్స్ జామెంట్రీ బాక్సు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో సురేంద్ర. శ్రీనివాసరావు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవాలు సందర్భంగా మీ అందరి దీవెనలు ఆయన కు ఉండాలి అని ,మీరు బాగా చదువుకుని హైస్కూల్ కు మంచి పేరు తీసుకురావాలి.చదువులో ఎప్పుడూ పోటీ తత్వంతో చదవాలని విద్యలోముందంజలో ఉండి క్రీడలు అన్ని విషయాల్లో ఏకాగ్రతతో చదువుకుని మంచి మార్కులు సంపాదించుకొని ప్రథమ స్థానంలో నిలవాలని తెలియజేశారు. గంటా శ్రీనివాసరావు అంటే ఒక వ్యక్తి కాదని. మహాశక్తి అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఓటమి ఎరుగని నేత గంటా శ్రీనివాసరావు అని తెలియజేశారు. గంటా శ్రీనివాసరావు మంచి వ్యక్తిత్వం గల వ్యక్తిని మంచి మనిషిని అయిన అనకాపల్లి నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలవరపు త్రినాథ్ ,దాడి జగన్. గొంతిని చిరంజీవి ,ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఉల్లింగల రమేష్ ,గొల్లవిల్లి ప్రవీణ్, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు మజ్జి శ్రీకర్,నైనాంశెట్టి రమణారావు ,మండల ఐటీడీపీ అధ్యక్షులు.గంటా యువసేన కన్వీనర్ జెర్రిపోతుల నూకునాయుడు. గంటా యువసేన కన్వీనర్ గొంతీన గంగాధర్ మండల ఐటీడీపీ లు సెక్రెటరీ వీరబ్రహ్మం . రామకృష్ణ సిద్దిరెడ్డి శ్రీను పరవాడ చిన్న రమణ మండల తెలుగు యువత కార్యదర్శి తురిబిల్లి శంకర్ గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ప్రసాద్ గూడుపు చలపతి ఎస్సి సెల్ రాజు తెరపల్లి శ్రీను మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏసీబీ కి చిక్కిన మారేడుపూడి వీఆర్వో

విశాలాంధ్ర-అనకాపల్లి: మండలంలోని మారేడుపూడి గ్రామ విలేజ్ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎం.సూర్యనారాయణ రైతు వద్ద లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు గురువారంరెడ్ హ్యాండెడ్గా పట్టుపడ్డాడు. దీనికి సంబంధించి ఏసీబీ డీఎస్పి బి.వి.ఎస్.ఎస్. రమణమూర్తి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్కిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన సాలాపు శ్రీను మృతి చెందిన తన తండ్రి భూమిని తల్లి పేరుపై మ్యుటేషన్ చేయడం కోసం దరఖాస్తు చెయ్యగా మ్యూటేషన్ కోసం శ్రీను నుండి వీఆర్వో రూ.50వేలు డిమాండ్ చేశాడని తెలిపారు. రూ.30వేలకు బేరం కుదిరింది. దానిలో భాగంగా రైతు ముందుగా రూ.10వేలు చెల్లించాడు. మిగిలిన డబ్బులు పాస్ బుక్ వచ్చాక ఇచ్చేం దుకు ఒప్పందం కుదిరింది. రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా గురువారం తహశీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్వోకు రూ.20వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు తెలిపారు. విఆర్ ఓ ను అభివృద్ధి తీసుకుని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

అడ్డురోడ్డులో జ్యోతి డయాగ్నోస్టిక్ సెంటర్ సీజ్ ...!

మూసివేసిన సెంటర్

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని ముఖ్య వ్యాపార కేంద్రమైన అడ్డు రోడ్డు లో ఉన్న జ్యోతి డయాగ్నోస్టిక్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. గురువారం మధ్యాహ్నం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి హైమావతి, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి వీర జ్యోతి ఆధ్వర్యంలో బృందం ల్యాబ్ ను తనిఖీ చేసి సీజ్ చేస్తున్నట్లు నిర్వాహకులు ఉమాకు నోటీస్ ఇవ్వడం జరిగింది. అనంతరము తహసిల్దార్ జె .రమేష్ బాబు సమక్షంలో ఆ ల్యాబ్ ను సీజ్ చేశారు . రెండుసార్లు నోటీసులు జారీ చేయడం జరిగిందని నిర్వహణ లోపాలు ఉన్నాయని సరైన సమాధానం రాకపోవడం నిబంధనలకు విరుద్ధంగా ఎక్స్ రై వంటి పరీక్షలు చేయడం డాక్టర్ లేకపోవడం వంటి గుర్తించామని, అందుచేత సీజ్ చేస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. దయాగ్నోస్టిక్ నిర్వాహకురాలు ఉమ మాట్లాడుతూ ఈ అడ్డురోడ్‌లో కొన్ని ల్యాబ్‌లున్నాయని వాటిని సీజ్ చేయకుండా అధికారులు తన లాబ్‌పై కక్ష సాధింపు చేపట్టారని, దానికి కారణం మా గ్రామం గుర్రాజుపేట గ్రామంలో తాము భూసేకరణకు భూములు ఇవ్వలేనందుకే ఈ విధంగా సీజ్ చేశారన్నారు.

సీజ్ చేస్తూ నోటీసులు ఇస్తున్న వైద్యారోగ్య శాఖ అధికారులు

రక్షణ, భద్రత పై బ్రాండిక్స్ లో మహిళా ఉద్యోగులకు అవగాహన

విశాలాంధ్ర-అచ్యుతాపురం : జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు బ్రాండిక్స్ లో మహిళా ఉద్యోగుల కోసం మహిళా భద్రత, చట్టాలు , సైబర్ భద్రత వంటి అంశాలపై గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీఈ.శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ నీలిమ, వన్ స్టాప్ సెంటర్ ఎస్సై రాములమ్మ పాల్గొని కీలక సూచనలు అందించారు . మహిళా రక్షణకు సంబంధించిన నూతన క్రిమినల్ చట్టాలు , గృహహింస వంటి మహిళా చట్టాలుపై అవగాహన , బాలికలపై నేరాలను నిరోధించడానికి ఉన్న పోక్సో చట్టం , అత్యవసర సమయంలో పోలీసులు వెంటనే సహాయం అందించే శక్తి యాప్ వినియోగం, ఆన్‌లైన్ మోసాలు , హరాస్‌మెంట్ , సోషల్ మీడియాలో పాటించాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన సైబర్ క్రైమ్ పై అవగాహన, ఉద్యోగులకు, మహిళా కార్మికులకు అవసరమైన రోడ్డు భద్రత నియమాలు, డ్రగ్స్ వాడకం వలన కలిగే శారీరక , మానసిక , సామాజిక దుష్పరిణామాలు బీ యువత , ఉద్యోగులు దూరంగా ఉండాల్సిన అవసరం వంటి వాటిపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు .

జనసేన పార్టీ ఆధ్వర్యంలో

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర, ముఖ్య అతిథుగా హాజర య్యారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం జనసేన చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో చదువు కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గతేడాది కూడా ఇక్కడి పదో తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ తరఫున స్టడీ మెటీరియల్ అందించామని, గత ఏడాది మెటీరియల్ పంపిణీ చేయడం వల్ల పదవ తరగతిలో ఆరుగురు విద్యార్థులు 550 సాధించారని, ఇద్దరు ట్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారన్నారు. 15 మందికి 500 దాటి మార్కులు వచ్చాయన్నారు. దీంతో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు గర్వకారణంగా నిలిచారన్నారు. ఈసారి కూడా అందించిన మెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని ఉత్తమమైన ఫలితాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నామన్నారు. విద్యార్థులకు మంచి లక్ష్యాలు పెట్టుకుని క్రమశిక్షణ తో చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతీ విద్యార్థి మంచి స్థాయికి చేరుకోవాలనే దృష్టితో జనసేన పార్టీ ఎల్లప్పుడూ ముందుండి సహాయం చేస్తుందని సూర్యచంద్ర స్పష్టం చేశారు. తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల పెంపు అత్యంత అవసరమన్నారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, అవసరమైన పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ లభిస్తే వారు పెద్ద స్థాయిలో రాణిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర కరక ప్రాజెక్టు చైర్మన్ కరక సత్యనారాయణ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అల్లాడ సురేష్, జనసేన పార్టీ నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం వైస్ ఎంపిపి ఇన్నం రమణ, రత్నం, నాతవరం మండల నాయకులు పోలుపర్తి శ్రీనివాస్, అసేన్ కుమార్, వర్రె నరసింహం, యర్రంశెట్టి పాపారావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సొంతింటి నిర్మాణానికి 30 లోపు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రంలోని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం లో భాగంగా ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని లక్ష్యంతో కోటను చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా మండలంలోని వడ్డాది గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం మండలంలోని సొంతంగా ఇల్లు లేని , ఇల్లు కట్టుకోవడానికి స్థలం లేని ప్రజలకు ఈనెల 30వ తేదీ లోపు గ్రామ సచివాలయంలో సంబంధించిన డిజిటల్ అసిస్టెంట్, లేదా వెల్ఫేర్ వద్ద మీ యొక్క ఆధార్ కార్డు, ఎన్ఆర్ఈజీఎస్ జాబ్ కార్డ్ తీసుకువెళ్లి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

బదిలీపై వెళ్తున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణవేణికి సత్కారం

విశాలాంధ్ర-మునగపాక:మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేసిన కృష్ణవేణి హైకోర్టు లైజనింగ్ అధికారిగా బదిలీపై వెళ్లడంలో భాగంగా గురువారం సాయంత్రం తహసిల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో సత్కారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీటీ మురలీధర్,మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు పీలా సురేష్,ఉపాధ్యక్షుడు వీయూఎస్ నాగ మణికంఠ,కార్య దర్శి శ్రీమంతుల కన్నారావు,సహాయ కార్యదర్శి టి.సముద్రం,కోశాధికారి పి.హిమబిందు,మాజీ మండల వీఆర్వోల సంఘం అధ్యక్షులు కాండ్రేగుల రమేష్,పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

మార్గశిర మాసం మొదటి లక్ష్మివారం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని దేవీపురం శ్రీ రాజరాజేశ్వరీ దేవి పీఠంలో మార్గశిర మాసం సందర్భంగా మొదటి లక్ష్మివారం శ్రీ యంత్ర మహామేరులో ఈశాన్య భాగంలోని మహాలక్ష్మి అమ్మవారికి పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతనామార్చనలు, ఖడ్గమాల సహిత సహస్ర నామ కుంకుమార్చనలు భక్తిశ్రద్ధల తో నిర్వహించినట్లు దేవిపురం నిర్వాహకులు కందర్ప ప్రభాకర్ తెలిపారు. అలాగే గురుమాత శ్రీ అన్నపూర్ణమ్మ ఆధ్వర్యంలో కమలాత్మికా హెూమం జరిగింది. ఈ నాటి కార్యక్రమాల్లో సోవియెట్ రష్యా నుండి కత్రినా,మహేశ్వరిబీ పూణే నుండి 21 మంది భక్తులు, ఇంకా వివిధ పట్టణాల వారు కూడా వచ్చి శ్రీ మహా లక్ష్మీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉచిత అన్నప్రసాదం వచ్చిన భక్తులందరికీ అందజేశారు.

పైప్ లైన్లకు మరమ్మతులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-రావికమతం: కొత్తకోట ఎస్సి కాలనీ ఇతర ప్రాంతాలలో తాగు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు మండలం ఆర్డబ్ల్యూఎస్ జేఈ భగవత్ అన్నారు. గురువారం "కొత్తకోట మేజర్ పంచాయతీ లో మంచి నీటి సమస్య " విశాలాంధ్ర పత్రిక లో వచ్చిన వార్త కు ఆయన స్పందించారు. తాగునీటీ సరఫరా కు అత్యవసరంగా ప్రత్యేక పైపు లైన్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత 40 ఏళ్ళు కిందట నిర్మించిన రక్షిత పథకం శిదిలం కావడం తో మరమ్మతులు చేపట్టామన్నా రు.మరమ్మతులకు ఆటంకం లేకుండా తాగునీటీ సరఫరా చేయాలని అందుకు ప్రత్యామయ ఏర్పాట్లు చేయాలని కోరినా పంచాయతీ అధికారులలో స్పందన లేదన్నారు.గత రెండు నెలల కిందట పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటి నిధులు సమకుర్చు కోవడం లేదని పేర్కొన్నారు. సుమారు రూ 15 లక్షలు ఖర్చు తో ట్యాంక్ పునర్ నిర్మాణం చేయాలని ప్రతి పాధనలు సిద్ధం చేశామని జే ఈ భగవత్ తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్ పీ టిసి సభ్యులు పూడి దేవ, చోడవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్లె శివ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీల నిర్వహణపై ఎంఈఓల సమీక్ష..

పీడీలతో సమావేశం

విశాలాంధ్ర-రోలుగుంట: మండలం లో ఈ నెల 28, 29 తేదీల్లో జరగనున్న మండలస్థాయి క్రీడా పోటీల ఏర్పాట్లపై గురువారం జడ్పీ హైస్కూల్‌లో ఎంఈఓలు జాన్ ప్రసాద్, జగ్గారావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీలతో ఆయన చర్చించారు. ఎంఈఓలు మాట్లాడుతూ.. పురుష ఉపాధ్యాయుల కోసం క్రికెట్ పోటీలు, మహిళా ఉపాధ్యాయుల కోసం త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పాఠశాల వారీగా బృందాల ఎంపికకు సంబంధించిన మార్గదర్శకాలను వివరించారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలల నుంచి ఆరుగురు, హైస్కూల్‌ల నుంచి సబ్జెక్ట్ టీచర్లు నలుగురు, లాంగ్వేజీ టీచర్లు ముగ్గురు, పీఈటీ/పీడీ ఒక్కరు, హెచ్‌ఎం/ఎఈఓ ఒక్కరు చొప్పున బృందాలు ఏర్పాటుచేయాలని సూచించారు. మండలస్థాయి పోటీల్లో విజయం సాధించిన బృందాలు డివిజన్ స్థాయి పోటీలకు అర్హత పొందుతాయని ఆయన తెలిపారు. పోటీలు విజయవంతంగా నిర్వహిం చేందుకు ఉపాధ్యాయులంతా చురుకుగా పాల్గొని సమన్వయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పీడీలు గోవింద, సత్తిబాబు, రాజులమ్మ, మహేష్, హరి, దేముడు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై తప్పిన పెను ప్రమాదం

ప్రమాదానికి గురైన బస్సు

రోడ్డుపై పడిపోయిన వరి కోత యంత్రం

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని ధర్మవరం గ్రామంలో జాతీయ రహదారిపై పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే రాజమండ్రి నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న ఒక లారీ ముందు వెళ్తున్న వరి కోతల యంత్రమును తీసుకొని వెళ్తున్న వాహనమును ఢీ కొట్టడంతో వరి కోతల యంత్రము విడిపోయి రోడ్డుపై పడిపోయింది అక్కడికి ఆగకుండానే ప్రమాదం కారణమైన లారీ మరల వెనకకు దూసుకుపోవడంతో టూరిస్టులతో వస్తున్న బస్సును ఢీ కొట్టింది బస్సు డ్రైవర్ అప్రమత్తం అవ్వడంతో అదుపు చేయడం జరిగింది .ఎవరికి ఏమి అవ్వకపోవడంతో దీంతో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. ట్రాఫిక్ నిలిచిపోవడంతో హైవే పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకించారు.

పారిశుధ్యంపై దృష్టి పెట్టండి : సిఇవో

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో గురువారం సిఇవో పి.నారాయణ చుక్కల వానిలక్ష్మిపురం గ్రామంలో పర్యటించి పలు వీధిలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఇవో పి.నారాయణ మాట్లాడుతూ గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం చైత నుండి సంపద కేంద్రాలు, మంచినీటి బావులు, బోర్లును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చైతన్య, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన
బిపాల్గొన్న వైసీపీ జిల్లా అధ్యక్షులు అమర్

విశాలాంధ్ర -రావికమతం: మండలంలో గుమ్మలపాడు గ్రామంలో నూతన రామాలయం నిర్మాణం కోసం గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచు బంటు సన్యాసినాయుడు, కోమిర ఎంపీటీసీ బంటు విజయలక్ష్మి శ్రీను ఆధ్వర్యంలో గ్రామ ప్రజల ఆర్థిక సాయం తో ఈ రామాలయం నిర్మాణం చేపట్టారు. గతంలో ఇదే స్థానంలో రామాలయం ఉన్నప్పటికీ శిధిలావస్థకు చేరుకోవడంతో నూతన రామాలయ నిర్మాణం కోసం పనులు చేపట్టారు. వేద పండితులు కసింకోట రామాచార్యులు చే శంకుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమం లో చోడవరం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గుడివాడ అమర్నాథ్, ఎంపీపీ పైల రాజు,మండల పార్టీ అధ్యక్షుడు కంచిపాటి జగన్నాథరావు, కవగుంట సర్పంచ్ దాసరి వరహాలు, గుడ్డిప సర్పంచ్ గల్లా గణేశ్వరరావు, కాలింగి సన్యాసినాయుడు, సిద్ధ సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల సాయం తో ఒక్కటైన జంట

విశాలాంధ్ర-రావికమతం : చిన్నతనంలో తల్లి తండ్రులను కోల్పోయి నిరాధారంగా ఉన్న యువతి కి తామంతా బంధువులే అంటూ జనసేన యూత్, గ్రామస్తులు ఓ యువతి కి తమ బంధువు లా దగ్గర ఉండి పెళ్ళి జరిపించిన సంఘటన రావికమతం మండలంలో చినపాచిల గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కేశంశెట్టి అప్పారావు - సత్యవతి లకు కోటేశ్వరి జన్మించింది. ఈమె చిన్న తనం లో తల్లి తండ్రులు కోల్పోవడం తో నానమ్మ వద్ద పెరిగింది. ఈమెకు వివాహం చేయాలని గ్రామస్తులు తలపించారు. కోటపాడు మండలం గోటివాడ గ్రామానికి చెందిన నాగేష్ తో సంబంధం కుదిర్చి అన్నవరం దేవస్థానం లో గురువారం వివాహం జరిపించారు. వివాహానికి కావలసిన దుస్తులు, సామాగ్రి తో పాటు రూ 34వేల నగదు ను సమా కూర్చి పెండ్లి కుమార్తెకు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన యూత్ కమిటీ సభ్యులు మచ్చ రాజు మాట్లాడుతూ .తల్లి, తండ్రి లేని ఆడబిడ్డ కు సహాయం చేయడం యూత్ సభ్యులందరికీ ఎంతో ఆనందదాయకం అన్నారు.

పెంటకోటలో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర -పాయకరావుపేట: మండలం లోని పెంటకోట గ్రామంలో అగ్నికుల క్షత్రియ కాలనీలో నూతనంగా నిర్మించే రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గేదెల అప్పారావు, మచ్చా మంగయ్య, గేదెల కామేశ్వరరావు, మైలి అప్పారావు, గేదెల అప్పలరాజు, మచ్చా అప్పలరాజు, గేదెల తాతబాబు, గేదెల అప్పలరాజు, సంగడ శ్రీను, గేదెల నాగు, మైలి రాము, మైలి రాజు, కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

ల్యాబ్ ల నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-పాయకరావుపేట: పట్టణం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కు సంబంధించి సుమారు రూ.68 లక్షలతో మూడు ల్యాబ్ లు నిర్మించేందుకు అధికారులు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అభియాన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింహారావు, డివిజనల్ ఇంజనీర్ గణేష్, ఏఈ మూర్తి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు ఆచంట దొర, టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు చిరుకూరి పేర్రాజు, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ అగ్నివీర్‌లో రాకేష్ ఎంపిక

విశాలాంధ్ర-రోలుగుంట: రావికమతం మండలం కన్నంపేటకు చెందిన నిట్టా రాకేష్ ఆర్మీ అగ్నివీర్ నియామకంలో ఎంపికయ్యాడు. రోలుగుంట ప్రభుత్వ

జూనియర్ కాలేజీలో 2020-22లో ఇంటర్మీడియట్ చదివిన రాకేష్, విశాఖపట్నంలో నిర్వహించిన సెలక్షన్ ర్యాలీలో ప్రతిభ కనబరిచి అర్హత సాధించాడు. త్వరలో శిక్షణకు హాజరుకానున్న అతన్ని గురువారం కళాశాల ప్రిన్సిపల్ అప్పలరాజు, వైస్ ప్రిన్సిపల్ సహదేవుడు తదితర అధ్యాపకులు అభినందించారు. ఆర్మీ సేవలో చేరే అవకాశం వచ్చినందుకు రాకేష్ ఆనందం వ్యక్తం చేశాడు.

రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన గుర్రం నూకరాజు

విశాలాంధ్ర- బుచ్చయ్య పేట: కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవులలో భాగంగా మండలానికి చెందిన పి పి అగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఉప్పరగూడెం గ్రామానికి చెందిన రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గా పనిచేస్తున్న గుర్రం నూకరాజు గురువారం రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గుర్రం నూకరాజు యొక్క రాజకీయ నేపథ్యం గమనిస్తే 1996లో పీపీ అగ్రహారం కాంగ్రెస్ పార్టీ మద్దతు దారుడుగా సర్పంచ్ గా స్వల్ప తేడాతో ఓటమి తరువాత హౌస్ సోర్స్, ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ తన సామాజిక వర్గానికి రాజకీయ ప్రాధాన్యత తీసుకురావడం కొరకు నిరంతరం కృషి చేస్తూ గత కొంతకాలంగా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ నేడు ఆయన సామాజివర్గానికి రాష్ట్ర సగర కార్పొరేషన్ డైరెక్టర్ గ నియమితులవడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

జెండర్ సమానత్వంపై ర్యాలీ మానవహారం

విశాలాంధ్ర -రోలుగుంట: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రోలుగుంటలో గురువారం 'నయా చేతన్' కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ఆధ్వర్యంలో, డిసెంబర్ 25 వరకు జెండర్ అంశాలపై ర్యాలీలు, అవగాహన సదస్సులు జరుగనున్నాయి. ఈ కార్యక్రమం మహిళలకు సమాన అవకాశాలు అందించేలా మరియు లింగ వివక్షను నివారించేందుకు కలిగిన చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యం. మహిళా సంఘాలు నినాదాలతో కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. ర్యాలీ సందర్భంగా లింగ సమానత్వం, మహిళల అభివృద్ధి, అన్ని రంగాల్లో ప్రోత్సాహం ఇచ్చే అంశాలను వివరించారు. మానవహారం కూడా ఏర్పాటు చేసి సమాజంలో సమానత్వం సాధనలో అందరి బాధ్యతపై దృష్టి సారించారు. ఈ ప్రయత్నాలు స్థానీయ మహిళలకు మాత్రమే కాక, యువతకు కూడా మోటివేషన్‌గా నిలుస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీసీలు భవాని, మణిరాజు, కనకమహాలక్ష్మి, సరోజినీ, సత్య తదితర మహిళలు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులతో జాగ్రత్తగా ఉండాలి
సిఐ జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-రావికమతం: గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక శక్తుల పట్ల గ్రామస్తులు పలు జాగ్రత్త లు పాటించాలని కొత్తకోట సిఐ జి. కోటేశ్వర రావు అన్నారు. రావికమతం మండలం చిన పాచిల శివారు ఎర్ర బంద గ్రామంలో గురువారం గ్రామస్తులతో గంజాయి - మత్తు పదార్దాలు నివారణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ గంజాయి వ్యాపారులకు సహకరించినా, డ్రగ్స్ విక్రయలు చేసినా చట్ట రీత్యా నేరమన్నా రు. అసాంఘిక శక్తులు డబ్బు ఆశ చూపి యువతను లోబర్చు కొని వారి ద్వారా చట్ట వ్యతిరేకమైన పనులు చేయిస్తార న్నారు. దీనితో యువత జీవితాలు నాశనం అవుతాయని పేర్కొన్నారు. అలాంటి వారి పట్ల దూరంగా ఉండాలన్నారు. గంజాయి రవాణాలో పాలుపంచుకునే వారు, వారికి సహాయం చేసే వారు లేదా అనుమానితులను ఆశ్రయించే వారి గురించి సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే ఎలాంటి గంజాయి లేదా నిషేధిత మత్తు పదార్థాలను వినియోగించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమం లో రావికమతం ఎస్ ఐ రఘు వర్మ, పోలీస్ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

కర్రివానిపాలెంలో కనకమహా లక్ష్మి అమ్మవారికి పూజలు

విశాలాంధ్ర-యస్.రాయవరం: మాఘశిరమాసం మొదటి గురువారం కావడంతో మండలంలోని కర్రివానిపాలెం గ్రామంలో శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు .ఉదయం నుంచి ఆలయముకు చుట్టుపక్కల గ్రామాల వారు వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. వచ్చిన భక్తులకు అర్చకుడు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ నిర్వహకులు ఆధ్వర్యం లో అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.